ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05-01-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచం భారతదేశంలో యువ పారిశ్రామికవేత్తలున్న రంగంల్లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. చమురు, సహజ వాయువు సంస్థ తో - గిరిజన మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది.

3. బెనోనిలోని విల్లోమూర్ పార్క్ లో జరుగుతున్న అండర్-19 క్రికెట్ , మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రెండో వన్డేలో దక్షిణాఫ్రికా జట్టు భారత్ కు 246 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

4. ఢిల్లీ, ఛండిఘర్, ఈశాన్య ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో రేపటి వరకు దట్టమైన పొగ మంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది.

**PM ON SOMNATH**

ప్రపంచం భారతదేశం లో యువ పారిశ్రామికవేత్తలున్న రంగంల్లో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. అత్యంత తీవ్రమైన ప్రపంచ సవాళ్లకు మన దేశం నుండే పరిష్కారాలు లభిస్తున్నాయని అన్నారు . గత వెయ్యి సంవత్సరాలుగా సోమనాథ్ ఆలయం మనుగడ దేశ అజేయమైన నాగరికత స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. 1026లో గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంపై జరిగిన మొదటి దాడి

నుండి వెయ్యి సంవత్సరాల చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తూ మోడీ ఒక ఆప్-ఎడ్‌లో దీనిని రాశారు. 1026 జనవరిలో గజిని మహ్మద్, దండయాత్ర ద్వారా నాగరికత చిహ్నాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించాడని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

S/B- ప్రధానమంత్రి

NSD

**MOU - TRIBAL AFFAIRS**

చమురు, సహజ వాయువు సంస్థతో - గిరిజన మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ( EMRS) కార్పొరేట్ సామాజిక బాధ్యతకు మద్దతు ఇచ్చే మౌలిక సదుపాయాల అభివృద్ధి , సామర్థ్య నిర్మాణానికి ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేస్తున్నారు. ఈ ఒప్పందం ప్రకారం , ONGC EMRSను బలోపేతం చేయడానికి 28 కోట్ల రూపాయలను కేటాయించిందని , గిరిజన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో సహాయపడుతుందని వ్యవహారాల కార్యదర్శి రంజనా చోప్రా తెలిపారు. గిరిజన విద్యార్థుల శ్రేయస్సు కోసం వివిధ విభాగాలలో ఈ మొత్తాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులకు అధిక నాణ్యత గల విద్యను అందించే లక్ష్యంతో ఏకలవ్య మోడల్ పాఠశాలలు ఆకాంక్షాత్మకమైనవని గిరిజన వ్యవహారాల కార్యదర్శి తెలిపారు.

NSD

**AP-GAS BLOWOUT**

ఆంధ్రప్రదేశ్ కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉన్న , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఇరుసుమండ గ్రామంలో ఓఎన్‌జిసి మోరి-5 బావిలో ఈరోజు గ్యాస్ లీక్ అయిం ది. గ్యాస్ లీక్ అయిన ఘటనపై మంత్రులు అచ్చెన్నాయుడు , వి. సుభాష్‌తో పాటు సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితిని సమీక్షించారు. అధికారులు - నివారణ, సహాయక చర్యల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను

ఆదేశించారు. వీలైనంత త్వరగా మంటలను అదుపులోకి తీసుకురావాలని కూడా ఆయన ఆదేశించారు. జిల్లా యంత్రాంగం , ఓఎన్‌జిసి అధికారుల మధ్య సమన్వయం ఉండాలని నొక్కి చెప్పారు.

NSD

**రాంచందర్ రావు**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి హామీతో పాటు జీవనోపాధిని మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో తీసుకొచ్చిన VB-G RAM G యాక్ట్ - 2025ను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆక్షేపించారు . ప్రజలు, రైతులు, కూలీల మారిన అవసరాలకు అనుగుణంగా తీసుకొచ్చిన ఈ చట్టంపై కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తోందని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగానే గ్రామ స్వావలంబన , గ్రామ స్వాభిమానాన్ని బలోపేతం చేసే దిశలో తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా రామ రాజ్యం దిశగా అడుగు పడుతోంద న్నారు. దీనివల్ల గతంలో ఉన్న వంద రోజుల పని 125 రోజులకు పెరగడంతో పాటు ప్రతీ వారం చెల్లింపులు జరుగుతాయన్నారు. దీనివల్ల సామాజిక సంక్షేమం మరింత బలోపేతం అవుతుందన్నారు.

జీఎస్

**JAISHANKAR – PARIS**

భారత్, ఫ్రాన్స్ మధ్య 'సీ కీ సె ట్రామ్' అనే కథల ప్రదర్శనను పారిస్‌లో సందర్శించినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు. ఈ ప్రదర్శన భారతదేశ వస్త్ర వారసత్వం , నైపుణ్యం, సృజనాత్మకతను ప్రదర్శిస్తుందని, రెండు దేశాల మధ్య ఉన్న బలమైన సాంస్కృతిక సంబంధానికి ఇదొక గుర్తని అన్నారు. డాక్టర్ జైశంకర్ - పారిస్‌లో ఫ్రెంచ్ నాయకత్వాన్ని కలుసుకుని, ఆ దేశ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్‌తో చర్చలు జరుపుతారు. భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద సాధించిన పురోగతి , ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన

విషయాలపై ఇరువురు నేతలు చర్చిస్తారు. డాక్టర్ జైశంకర్ గౌరవ అతిథిగా ఫ్రెంచ్ రాయబారుల సదస్సు 31వ ఎడిషన్‌లో ప్రసంగిస్తారు. అనంతరం, జైశంకర్ లక్సెంబర్గ్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి జేవియర్ బెటెల్ , ఆ దేశ సీనియర్ నాయకత్వంతో చర్చలు జరుపుతారు. లక్సెంబర్గ్‌లోని ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు.

NSD

**CRICKET U-19 TARGET**

బెనోనిలోని విల్లోమూర్ పార్క్ లో జరుగుతున్న అండర్-19 క్రికెట్, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రెండో వన్డేలో ఆతిథ్య దక్షిణాఫ్రికా జట్టు భారత్ కు 246 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దక్షిణాఫ్రికా జట్టు 49.3 ఓవర్లలో 245 పరుగులు చేసి ఆలౌట్ అయింది. 246 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ కడపటి వార్తలు అందేసరికి 11 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 103 పరుగులతో ఆడుతోంది. అంతకుముందు, దక్షిణాఫ్రికా జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. శనివారం జరిగిన సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో భారత్ డక్‌వర్త్-లూయిస్ పద్ధతి ప్రకారం దక్షిణాఫ్రికాపై 25 పరుగుల తేడాతో విజయం సాధించింది.

NSD

**44th JR. NATIONAL KHO KHO CHAMPIONSHIP**

44వ జూనియర్ జాతీయ ఖో ఖో ఛాంపియన్‌షిప్‌లో కర్ణాటక ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ మహారాష్ట్రపై 35-30 తేడాతో విజయం సాధించి బాలుర టైటిల్‌ను కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో, మహారాష్ట్ర నిన్న బెంగళూరులో జరిగిన ఫైనల్స్ లో ఒడిశాను 34-33 తేడాతో ఓడించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. 44వ జూనియర్ జాతీయ ఖో ఖో ఛాంపియన్‌షిప్ డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు బెంగళూరులోని గుంజూర్‌లో ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి స్టేడియంలో జరిగింది. 58వ సీనియర్ జాతీయ ఖో ఖో ఛాంపియన్‌షిప్ (పురుషులు & మహిళలు) 2025-26 జనవరి 11 నుండి ఈ నెల 15వ తేదీ వరకు తెలంగాణలోని కాజీపేటలో జరగనుంది. 35వ సబ్-జూనియర్ జాతీయ ఖో ఖో ఛాంపియన్‌షిప్ 2025-26 పోటీలు జనవరి 31 నుండి 4వ తేదీ వరకు హర్యానాలోని కురుక్షేత్రలో

జరుగుతాయి.

NSD

## IMD-WEATHER

ఢిల్లీ, ఛండిఘర్, ఈశాన్య ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో రేపటి వరకు దట్టమైన పొగ మంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ గంగానది తీర ప్రాంతం దేశ ఈశాన్య ప్రాంతం, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉప హిమాలయ సానువుల ప్రాంతంల్లో అక్కడక్కడ రానున్న రెండు రోజుల పాటు పొగ మంచు ఆవరించి ఉండవచ్చని తెలిపింది.  హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కూడా ఈ నెల 9 వరకు ఇలాంటి పరిస్థితే కొనసాగవచ్చని పేర్కొంది.

**NSD**

**ఫిష్ ఫామ్ ప్రారంభం**

తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దేశంలోనే అతిపెద్ద, సమగ్ర ఇన్లాండ్ ట్రౌట్ ఫిష్ ఫామ్ ను కేంద్ర మత్స్యశాఖ  మంత్రి రాజీవ్ రంజన్ సింగ్  ఈరోజు ప్రారంభించారు. స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ అనే స్టార్టప్, సుమారు 50 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్టును నిర్మించింది. రీ-సర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ( RAS) అనే అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి,  ఏడాదికి 1200 మెట్రిక్ టన్నుల చేపలను ఉత్పత్తి చేసేలా దీనిని రూపొందించారు. ఈ ప్రాజెక్టు వెనుక 31 ఏళ్ల యువ ఇంజనీర్ ఆదిత్య రిత్విక్ నర్రా అంకితభావం దాగి ఉందనీ ... కేంద్ర మంత్రి ప్రశంసించారు.  పిటిసి, హైదరాబాద్

## PM ON SOMNATH:

Prime Minister Narendra Modi highlighted that the world is looking at India with hope and optimism and wants to invest in its innovative youngsters. He pointed out that solutions to some of the most pressing global challenges are also emerging from the country. Prime Minister Modi said, Somnath temple’s survival over the past thousand years reflects the country's indomitable civilisational spirit. Mr Modi wrote this in an Op-Ed marking the historic milestone of one thousand years since the first attack on Somnath temple in Gujarat in the year one thousand 26. Prime Minister

Modi said it was in January 1026 that Mahmud of Ghazni attacked this temple, seeking to destroy a great symbol of faith and civilisation through a violent and barbaric invasion. He said, a thousand years later, the temple still stands as glorious as ever because of the countless efforts to restore Somnath to its erstwhile grandeur. Later, Mr Modi shared an audio on the issue on social media platform.

**[S/B--PM ON SOMNATH - 47 SECS]**

Meanwhile, Prime Minister Modi will visit Somnath Temple in Gujarat on Sunday.

**GAURAV EP-I 05.01.2026**

**MOU - TRIBAL AFFAIRS**

The Ministry of Tribal Affairs today signed a Memorandum of Understanding (MoU) with Oil and Natural Gas Corporation in New Delhi. This MoU is being signed for the execution of Corporate Social Responsibility supported infrastructure Development and Capacity Building of Eklavya Model Residential Schools (EMRS). On the occasion, Tribal Affairs Secretary, Ranjana Chopra said that under this agreement, ONGC has committed 28 crore rupees to strengthen EMRS, helping provide quality education to children from tribal communities. This amount will be implemented in various disciplines for the betterment of the tribal students.

**BYTE- RANJANA CHOPRA (GNR MAIL)**

Tribal Affairs Secretary said that Eklavya Model Schools are aspirational that aim to provide high quality education to the tribal students.

**<><>ARZOO/SUPARNA/1737 HRS**

**GAURAV::RZ EP-I**
**05.01.2026**

**AP-GAS BLOWOUT**

A gas blowout was reported today at the ONGC Mori-5 well in Irusumanda village of Dr. B.R. Ambedkar Konaseema district, Andhra Pradesh, located in the Krishna-Godavari basin. Chief Minister N. Chandrababu Naidu reviewed the situation following the gas leak at the ONGC site. He held discussions with Ministers K.Atchannaidu and V.Subhash, along with senior officials, who briefed him on the ongoing containment and relief efforts. The Chief Minister instructed officials to ensure the safety of villagers, shift them to secure locations, and prevent any inconvenience. He also directed that the fire be brought under control

at the earliest and emphasized close coordination between the district administration and ONGC authorities.

**<><><><>ALLU MURALI/ VIJAYWADA/ MAIL/ 1640 HRS.**

**GAURAV EP-II 05.01.2026**

**CRICKET U-19 TARGET**

In Under-19 Cricket, hosts South Africa have set a target of 246 runs for India in the second Youth ODI of the three-match series at the Willowmoore Park in Benoni. South Africa were all out for 245 runs in 49.3 overs. Earlier, the hosts won the toss and elected to bat first. In reply, India were .......... for ............. in ............. overs, when reports last came in. India had defeated South Africa by 25 runs under the Duckworth-Lewis-Stern (DLS) method in the opening match of the series on Saturday. The series is being seen as an ideal preparation for both teams ahead of the ICC Under-19 World Cup, scheduled to begin on 15th of this month.

**<><><>PARAS/NET/1648 HRS**

**GAURAV EP-I 05-01-2026**

**JAISHANKAR - PARIS**

External Affairs Minister Dr. S Jaishankar has reached France today. In a social media post, Dr Jaishankar said, he visited exposition 'Ce qui se trame - woven stories between India and France in Paris. He said, the exhibition showcases India's textile heritage, savoir-faire and creativity and also a reminder of the strong cultural connect between the two countries. During his visit, Dr Jaishankar will meet the French leadership in Paris and hold talks with his counterpart Jean Noel Barrot. They will discuss the progress made under the India-France Strategic Partnership and matters of global importance. Dr Jaishankar will also address the 31st edition of the French Ambassadors' Conference as the Guest of Honour. In the second leg of his visit, External Affairs Minister will visit Luxembourg, where he will hold discussions with the Luxembourg's Deputy Prime Minister and Minister for Foreign Affairs Xavier Bettel and with the senior leadership of the country. He will also interact with the members of the Indian community in Luxembourg.

**<><>DIPENDRA/1534 HRS**

**GAURAV EP-II 05.01.2026**

**44th JR. NATIONAL KHO KHO CHAMPIONSHIP**

Host Karnataka claimed the boys' title at the 44th Junior National Kho Kho Championship with a thrilling 35-30 victory over defending champions Maharashtra in the final. In the girls' category, Maharashtra defended their title by defeating Odisha 34-33 in a finals at Bengaluru yesterday. Sneha Lamkane won the Janaki Award as the best player in the girls' category, while B. Vijay received the Veer Abhimanyu Award as the best player in the boys' category. The 44th Junior National Kho Kho Championship, held at Atal Bihari Vajpayee Stadium in Gunjur, Bengaluru, from December 31st to 4th of January.

The 58th Senior National Kho Kho Championship (Men & Women) 2025-26 will be held from 11th January till 15th of this month, in Kazipet, Telangana. The 35th Sub-Junior National Kho Kho Championship (Boys & Girls) 2025-26 is scheduled for 31st January to 4th in next month in Kurukshetra, Haryana.

**<<>>KAUMUDEE/UNI/1809 HRS**